


# మనం
# వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం


బుధవారం, అక్టోబర్ 25, 2023 పేజీలు :


# ఘనంగా దసరా ఉత్సవాలు











**-కనుల పండువగా రావణ వధ**
**-రావణ వధ వీక్షించిన ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తాటికొండ రాజయ్య**
**-రావణ వధ వీక్షించేందుకు తండోపతండాలుగా జనం**

**జనగామ, అక్టోబర్ 24, మనం ప్రతినిధి :** దసరా ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన రావణ వాద కార్యక్రమం కనుల పండుగ జరిగింది. మొదలుగా నిర్వహించిన షమీ పూజ కార్యక్రమానికి జిల్లా వాసు కాకుండా ఇతర ప్రాంతాల నుండి రావడంతో దుర్గమ్మ కుంట ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దుర్గమ్మ కుంటకు చేరుకున్న టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య జనాలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రావణ వద కార్యక్రమం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించి తరలివచ్చిన జనాలకు ఏసిపి దేవేందర్ రెడ్డి, సిఐ ఎల్లబోయిన శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ నేతలకు తాయిలాల ఆఫర్.. ?

**-మండలంలో కారు " చిచ్చు"...**
**-పార్టీలోనే కొనసాగాలంటూ బేరసారాలు...**
**-బాలసాని వెంట నడవద్దంటూ మంతనాలు...**
**-కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైన బాలసాని ముఖ్య అనుచరులు..**
**-మెజారిటీ బాలసాని వర్గం పార్టీ వీడకుండా దిద్దుబాటు చర్యలు...**
**-కాంగ్రెస్ లో జడ్పిటిసి చేరికను అడ్డుకునే యత్నం చేస్తున్న అజ్ఞాత వ్యక్తులు**

**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 24, మనం న్యూస్ :** మండలంలో కారు "చిచ్చు" కొనసాగుతోంది. భద్రాచలం నియోజకవర్గం లో గట్టిపట్టున్న వెంకటాపురం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మండలంలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించిన బాలసాని లక్ష్మీనారాయణ అధికార బిఆర్ఎస్ పార్టీని వీడి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మండల బిఆర్ఎస్ పార్టీలో డోలాయమాన పరిస్థితి నెలకొన్నది. భద్రాచలం నియోజకవర్గం లోని వెంకటాపురం మండలంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు పరంగా దాదాపు సమ ఉజ్జీలు గానే కొనసాగుతూ వస్తున్నాయి. బాలసాని వెంటే అధికార బిఆర్ఎస్ పార్టీ కేడర్ మొన్నటి వరకు ఉండగా, ఇటీవల రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన పార్టీ మారడంతో ఈ ప్రాంతంలోని బిఆర్ఎస్ కేడర్లో అయోమయ పరిస్థితి నెలకొన్నది. అధికార బిఆర్ఎస్ పార్టీని వీడలేక, బాలసానిని కాదనలేక ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఎక్కువ శాతం మంది కార్యకర్తలు నాయకులు ఉండిపోయారు. ఇప్పటివరకు మండలంలో ఆధిపత్యం చెల్లాయిస్తూ వస్తున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు బాలసాని వెంటే ఉండగా, తాజా పరిణామాలతో బాలసాని వెంటే నడవాలా ? అధికార పార్టీలోనే కొనసాగాల అనే మీమాంసలో ఉన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని బిఆర్ఎస్ కు చెందిన మరో కీలక నేత అన్ని తానే వ్యవహరిస్తూ మండలంలో టిఆర్ఎస్ పార్టీ చక్రం తిప్పేందుకు వ్యూహరచన రూపొందించుకున్నారు. గత దశాబ్దాల కాలంగా బాలసాని వర్గానికి, సదరు కీలక నేతకు చెందిన వర్గానికి మధ్య ఆధిపత్యం పోరు కొనసాగుతూనే ఉంది. బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రధాన అనుచరుడిగా ముద్ర వేసుకున్న సదరు ఆ కీలక నేత ఇప్పుడు భద్రాచలం నియోజకవర్గం లోని వాజేడు వెంకటాపురం మండలాల్లో చక్రం తిప్పేందుకు ప్రణాళికలు రూపొందించారు. బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం నుండి బాలసాని లక్ష్మీనారాయణ ను తప్పించి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ తాత మధుకు నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు అప్పగించడంతో బిఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ప్రారంభమయ్యాయి. అవి కాస్త బాలసానిని బిఆర్ఎస్ పార్టీని వీడే దాకా చేశాయి. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పట్టున్న నేతగా పేరున్న బాలసాని లక్ష్మీనారాయణ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలోని కేడర్ ఎంత ఆయన వెంట వెళుతుందని ఊహాగానాలు సైతం వ్యక్తమయ్యాయి. అయితే దుమ్ముగూడెం మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు అధిక శాతం రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తుండగా, మిగతా మండలాల్లో అధికార బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇప్పటివరకు స్పందించిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా వెంకటాపురం మండలంలో ఆలసాని స్వంత కుటుంబీకులు, మరికొందరు ముఖ్య అనుచరులు బాలసాని వెంటే తాము నడిచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారంలో బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు కార్యకర్తలు బాలసాని వెంట కాంగ్రెస్ పార్టీలో చేరకుండా మండలంలో కీలకంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ ముఖ్య నేత వారిని పార్టీ మారకుండా ప్రయత్నిస్తున్నట్లు -మిగతా 2లో

## క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్




**శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 24, మనం న్యూస్ :** క్రైస్ట్ వర్షిప్ సెంటర్ నెల్లూరు లో సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చక్కని వాక్యాన్ని విశ్వాసులకు అందించారు.

## ఎమ్మెల్యే అరూరి పరామర్శ



**ఐనవోలు, అక్టోబర్ 24, మనం న్యూస్ :** ఐనవోలు మండలం రాం నగర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస రావు సోదరుడు సురేష్ కుమార్, ఐనవోలు గ్రామానికి చెందిన మున్సిపాలిటీ వర్కర్ ఎర్ర (కుర్ర) స్వామీ మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం ఎంజీఎం మార్చురీ లో వారి పార్థివ దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# నేడే గొప్ప ప్రారంభం "గ్లోరియస్"


**శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 24, మనం న్యూస్ :** నేడు 25.10.2023 బుధవారం రాత్రి 8 గంటలకు క్రైస్తవ పాటల ప్రభంజనం " గ్లోరియస్ " గొప్పగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిస్టర్ షారోన్ షెకీనా గ్లోరీ కాలేబ్ హాజరై ప్రారంభించనున్నారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్లోరియస్ పాల్ ఇమాన్యుయేల్ యు ట్యూబ్ ఛనల్ ద్వారా వీక్షించవచ్చునని నిర్వాహకులు తెలిపారు.




# మెహదీపట్నం మెథడిస్ట్ చర్చ్‌లో సిస్టర్ షెకీనా

### ముఖ్య ప్రసంగీకురాలిగా సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 24, మనం న్యూస్ :** ఉమెన్స్ సొసైటీ ఆఫ్ క్రిస్టియన్ సర్వీస్ ఆధ్వర్యంలో మెథడిస్ట్ చర్చ్, పిల్లర్ నెంబర్ 23 ఎదురుగా, పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే లైన్ ప్రక్కన, జి పుల్లా రెడ్డి కాలేజ్ మెహదీపట్నం హైదరాబాద్ నందు నేడు బుధవారం 25,10.2023 ఉదయం 9.30 నుండి సాయంత్రం 4,30 వరకు ఒక రోజు మహిళల రిట్రీయాట్ కు సిస్టర్ షారోన్ షెకీనా గ్లారీ కాలేబ్ ముఖ్య ప్రసంగీకు రాలిగా హాజరై చక్కని వాక్యాన్ని విశ్వాసులకు అందించనున్నారని నిర్వాహకులు ఎం ప్రేమలతా స్టీవెన్, జి స్వర్ణలత, రెవరెండ్ డి చంద్రయ్య, పుష్క చంద్రయ్య, ఎం కౌసల్యా జోసెఫ్, రెవరెండ్ కె లాజర్, సుకవిత లాజర్ తెలిపారు. ఫెలోషిప్ లంచ్ ఉంటుం దన్నారు.




# బిఆర్ఎస్ నేతలకు తాయిలాల ఆఫర్.. ?

**మొదటి పేజీ తరువాయి....** తెలుస్తోంది. పార్టీ మారదామనే ఆలోచన వచ్చిన నాయకులకు థాయిలాండ్ ఎరవేస్తూ పార్టీని వీడకుండా ఉండే దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు సమాచారం. దీనిలో భాగంగానే వాజేడు మండలానికి చెందిన నియోజకవర్గస్థాయి కీలక నేతను సాయిలాల ఎర్ర చూపి బిఆర్ఎస్ పార్టీలోని కొనసాగేలా ఇప్పటికే ఒప్పించినట్లు తెలిసింది. పితాపురం మండలంలోని మరో కీలక నేతతో పాటు మరికొందరు నాయకులను పార్టీని వేడవద్దని, అన్ని తాను చూసుకుంటానని చెప్పి పార్టీ మారకుండా ఆపే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. బాలసాని అండదండలతో రాజకీయ ఆరంగేట్రం చేసి వెంకటాపురం జడ్పిటిసిగా గతంలో ఎన్నికైన పాయం వెంకటరమణ ను సైతం పార్టీ మారకుండా బిఆర్ఎస్ కీలక నేత తన అనుయాయులతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలిసింది. అయితే తనకు రాజకీయ బిక్ష పెట్టిన బాలసాని వెంటే తాను ఉంటానని జడ్పిటిసి కరాకండిగా చెప్పడంతో ఆమెను ఎలాగైనా పార్టీలోనే కొనసాగేలా కొందరు అజ్ఞాత వ్యక్తుల ద్వారా ఆమెపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

**బాలసాని బాటలోనే కొనసాగుతాం**

మండలంలో ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కొందరు ముఖ్య నేతలు, కార్యకర్తలు తాము బాలసాని లక్ష్మీనారాయణ బాటలోనే కొనసాగుతామని, త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటామని బహిరంగంగానే చెబుతున్నారు. తమకు అన్ని విధాలుగా అండదండగా ఉండే ఆయన వెంటే తాము ఉంటామని కొందరు నేతలు కరాకండిగా చెబుతున్నారు. తమకు పెద్ద దిక్కు అండ లేకుండా తాము మండలంలో రాజకీయాలు చేసే పరిస్థితులు లేవని, ఈ ప్రాంతంలో అన్ని తానే చూసుకునే బాలసాని తోటే తమ భవిష్యత్తు రాజకీయ జీవితం కొనసాగిస్తామని కొందరు నాయకులు చెబుతున్నారు.

**కొందరు నేతల్లో దళిత బంధు భయం**

అధికార పార్టీలో కీలకంగా ఇప్పటివరకు వ్యవహరించిన కొందరు నాయకులు బాలసాని వెంట పార్టీ మారేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఆయన మద్దతుతో రాజకీయంగా ఎదిగిన నాయకులు సైతం కొందరు బిఆర్ఎస్ పార్టీని వీడేందుకు ఇష్టపడడం లేదు. దీనికి గల కారణాలను లోతుగా పరిశీలిస్తే పలు ఆసక్తికరమైన విషయాలు ప్రచారంలో ఉన్నాయి. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ తరఫున ప్రచారంలో ఉంటే కీలక నేతలకు ఆర్థికంగా ఎంతో కొంత లబ్ధి చేకూరుతుందని అంశం పలువురు నాయకుల్లో ఉంది. అది కాక ఇటీవల ఎన్నికల నోటిఫికేషన్ కి ముందే దళిత బంధు లబ్ధిదారుల జాబితా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్ణయించిన వారికి మాత్రమే వచ్చిందని ప్రచారం సాగింది. ఈ జాబితా ప్రకారం లబ్ధిదారుల నుండి మండల బిఆర్ఎస్ పార్టీలోని కీలక నేత ఒక్కొక్కరి వద్ద రూ.50 వేలు చొప్పున సుమారు 150 మంది వద్ద నుండి వసూలు చేశారనే ప్రచారం సైతం జోరుగా సాగుతోంది. ఈ వసూలు చేసిన మొత్తాన్ని భద్రాచలం కేంద్రంగా ఓ వ్యక్తి వద్ద ఉంచారని తెలుస్తోంది. ఈ విషయం ఇప్పటికే మండల వ్యాప్తంగా ప్రచారంలోకి రాగా, అధికార పార్టీ వైపు ఉంటేనే తమకు లబ్ధి చేకూరుతుందని సదరు నేత భావించి టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగాలని నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.

**దళిత బందును అడ్డుపెట్టుకొని డబ్బులు వసూలు చేశారు ...........**

ఇటీవల విడుదలైన దళిత బంధు లబ్ధిదారుల జాబితాను అడ్డుపెట్టుకొని మండలంలోని ఒక కీలక నేత అధికార పార్టీ నుండి కోటి రూపాయలకు పైగా వసూలు చేశారని ఆ పార్టీలోని కొందరు నాయకులు విమర్శలు చేస్తున్నారు. ఆలుపాక ప్రాంతం నుండి కొండాపురం, సురవీడు ఏదిరా విజయపురి కాలనీలకు చెందిన లబ్ధిదారుల నుండి అధిక శాతం వసూళ్లు చేసినట్లు ఆ నాయకుడు విమర్శిస్తున్నారు. వెంకటాపురం చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో దళిత బంధు లబ్ధిదారుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తే తమకు తెలుస్తుందని ఆలుపాక ప్రాంతం అవతల వైపు నుండి డబ్బులు వసూలు చేశారని బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యాఖ్యానించడం కోసం మెరుపు. తాము ఏ ఒక్క లబ్ధిదారుల నుండి ఒక్క రూపాయి సైతం వసూలు చేయలేదని సదరు యువ నేత చెబుతున్నారు. బాలసాని లక్ష్మీనారాయణ అనుచరులుగా తాము ఏనాడు పైసలకు కక్కుర్తి పడి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేయలేదని అంటున్నారు. ధనార్జినే ధ్యేయంగా కొందరు నాయకులు బాలసాని పేరు చెప్పుకొని తమ అక్రమాలు కొనసాగిస్తున్నారని, ఇటువంటి వ్యవహారాల్లో బాలసాని ఏనాడు తలసూర్చలేదని మరికొందరు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ నుండి బాలసాని వర్గానికి చెందిన కొందరు నేతలు పార్టీని వీడే ఆలోచనలో ఉండడంతో, ముఖ్య నేతలు పార్టీలు వేడకుండా ప్రస్తుతం మండలంలో చక్రం తిప్పుతున్న బిఆర్ఎస్ కీలక నేత విహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల్లో ఎవరి ప్రభావం ఎంత మేరకు ఉంటుందో నని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా దసరా వేడుకలు



స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 24, మనం న్యూస్ : స్టేషన్ఘన్పూర్ మండలంలోని పలు గ్రామాలలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ గ్రామాన దసరా వేడుకలలో బొడ్రాయి వద్ద మరియు పురాతనమైన గడి గోడల మధ్య దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు తాటికొండ గ్రామంలో వైస్ ఎంపీపీ చర్ల సుధీర్ రెడ్డి. సర్పంచ్ ఉమా సీతారామచంద్రస్వామి పల్లకిని. దంపతులు మోశారు వాగు వద్ద వాగు వద్ద జరిగిన జమ్మి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పలువురికి జమ్మిని అందించారు స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కోమటిగూడెంలో జరిగిన దసరా ఉత్సవంలో మాజీ ఎంపీటీసీ తోట వెంకన్న దంపతులు ఘనంగా నిర్వహించారు. శివుని పల్లి గ్రామంలో ఎంపీటీసీ లతా శంకర్ కార్యక్రమంలో దసరా ఉత్సవంలో పాల్గొని పూజల నిర్వహించారు. మండల కేంద్రంలో మార్కెట్ చైర్మన్ రాజు మరియు ఇతర గ్రామాలలో ఘనంగా దసరా ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇంది రా ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు స్టేషన్ఘన్పూర్ సీఐ సట్ల రాజు ఎటువంటి సంఘటనలు జరగకుండా గ్రామాలలో పకడ్బందీగా పోలీసులను ఏర్పాటు చేశారు బతుకమ్మ పోటీలలో స్థానిక స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఎట్లా ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు క్లబ్ అధ్యక్షుడు అక్కన పెల్లి అంజయ్య తో పాటు సారయ్య. మల్లేశం ఎండి యాకుబ్ పాషా. ప్రభాకర్.పాల్గొన్నారు.

## ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి రఘుచందర్



వర్ధన్నపేట, అక్టోబర్ 24, మనం న్యూస్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ పోలిస్ స్టేషన్ లో ఆయుధ పూజ కార్యక్రమంలో ఏసిపి రఘు చందర్, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది దసరా సందర్భంగా పాల్గొన్నారు. ఆయుద పూజలు ఘణంగా నిర్వయించారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 24 : దేవి నవరాత్రుల సందర్భంగా భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ పట్టణంలో శివాజీ యవజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ నాయకులు మునుకుంట అశోక్, బత్తిని నగేష్ గౌడ్, ఎండి సయ్యద్ బాబా, బత్తిని వెంకటేష్ పట్టణ ప్రజలు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## షమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయిని



హనుమకొండ టౌన్, అక్టోబర్ 24, మనం న్యూస్ : హనుమకొండ 6 వ డివిజన్ నయీం నగర్ జాగృతి కాలనీ లో విఘ్నేశ్వర కాంపౌండ్ వద్ద విజయ దశమి సందర్భంగా షమీ పూజ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రికి మద్దతు తెలిపిన హైదరాబాద్‌లో స్థిరపడిన ఆరెగూడెం వాసులు



రాయపర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన, హైదరాబాద్ లో స్థిరపడిన పలువురు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి మద్దతు పలికారు. దసరా పండుగ కోసం గ్రామానికి వచ్చిన వాళ్ళు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని ఆయన స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి కి ప్రత్యేకంగా వెళ్ళి, కలిసి, వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు మంత్రికేనని వారు అన్నారు. మంత్రి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి వారు ఫిదా అయ్యారు. మంత్రిని కలిసిన వారిలో ఆరెగూడెమ్ కు చెందిన ఇటిక్యాల సుమన్, కడుదుల వెంకటేష్, సురవు ప్రవీణ్, ఎంగిలి అనిల్, వరికాల రామకృష్ణ, ఇటిక్యాల హరీష్, గుల్లపెల్లి ప్రసాద్, తుమ్మరపెల్లీ రంజిత్, పెండ్లి సుధాకర్, గాజులపాటి నర్మద, తోట సుదర్శన్, కడుదుల సురేష్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ : వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల ప్రభాకర్ సోమవారం మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3 కోట్ల విలువచేసే బంగారం పట్టుకున్న పోలీసులు



రఘునాథపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ : ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లగించి బంగారం తరలిస్తున్న వాహనాన్ని ఘన్పూర్ ఎసిబి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన్‌పూర్ సిఐ సార్ల రాజు, రఘునాథపల్లి రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్సై సాగర్ల రఘుపతి తో కలిసి కోమల్ల టోల్ ప్లాజా వద్ద సోమవారం పట్టుకోవడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి బివిసి లాజిస్టిక్ చెందిన వెహికల్ నెంబర్ టీఎస్ 08 యుజి 8122 గల వాహనంలో టైటాన్ గోల్డ్ షాప్స్, మలబార్ గోల్డ్ షాప్స్ కు సంబంధించిన బంగారాన్ని ఎలక్షన్ కమిషన్ నుండి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా తరలిస్తుండగా కోమల్ల టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఇందులో టైటాన్ కంపెనీకి సంబంధించిన 2506.56 గ్రాముల కాగా దీని విలువ ఒక కోటి 55 లక్షల 4 వేల 623 ఉండగా, మలబార్ గోల్డ్ కు సంబంధించిన 2934.836 గ్రాముల బంగారం ఉండగా దీని విలువ ఒక కోటి 54 లక్షల 48 వేల 66 రూపాయలు ఉండగా మొత్తం కలిపి బంగారం విలువ ఐదు కిలోల 441 గ్రాములు పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీని మొత్తం విలువ మూడు కోట్ల 9 లక్షల, 53 వేల, 250 రూపాయలు గా గుర్తించడం జరిగింది. ఇట్టి బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఐటీ డిపార్ట్‌మెంట్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఘనంగా పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ





లింగాల ఘనపురం, అక్టోబర్ 24, మనం న్యూస్ : విజయదశమి సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఆయుధాలు, వాహనాలకు, జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా టపాకాయలు కాల్చి పండుగ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎస్సై ప్రవీణ్ కుమార్ తోటి సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరన్న, నరసయ్య, బాబు, భాస్కర్, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ గా ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి



**వర్ధన్నపేట , అక్టోబర్ 24 , మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో అర్హత సాధించిన అభ్యర్థులను వర్దన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం వర్దన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన సంతోష్,శ్రీకాంత్,రాకేష్ లు కానిస్టేబుల్ గా ఎంపిక అవడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి హాజరై వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అవడం సంతోషకరమని అన్నారు.విధుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి కోమురయ్య అనారోగ్యంతో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మరణించగా తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు మంగళవారం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన ప్రభావిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని, ఎవరు అధైర్య పడొద్దని మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. మరణించిన కొమురయ్య, ప్రభావితల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు ఎంపీటీసీ తెలిపారు. ఎంపీటీసీ వెంట బండారి రాజు, సదయ్య, బండారి రామస్వామి, బండారి కొమురయ్య, బండారి తిరుపతి తదితరులున్నారు.

## ఘనంగా దసరా వేడుకలు



**నర్మెట్ట, అక్టోబర్ 24, మనం న్యూస్ :** మండల కేంద్రముతో పాటు పలు గ్రామాలలో ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో సోమవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడి మైసమ్మ పూజలు చేసి జంతు బలి చేశారు. అనంతరం డప్పు సప్పులతో జమ్మి చెట్టు కాడికి వెళ్లి జమ్మి పూజ నిర్వహించారు. జమ్మి కింద గ్రామ పంచాయతీల జమాకర్చుల లెక్కలు రాసినారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా పండుగ..!

### -చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునేదే దసరా పండుగ వేడుకలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోని స్థానిక శివాలయం వద్ద సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ దంపతులు జమ్మి చెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను గ్రామ పెద్దలకు పంచి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి రమేష్ యాదవ్ మాట్లాడారు. దసరా ఉత్సవాల ప్రత్యేకతను గ్రామస్తులకు వివరించారు. అజ్ఞాతవాసం తర్వాత పాండవులు జమ్మి చెట్టుపై ఉంచిన ఆయుధాలను తీసుకెళ్లి కౌరవులను యుద్ధంలో ఓడించారని, దీంతో జమ్మి పూజ చేస్తే పరాజయం ఉండదని, అలాగే పాలసముద్రాన్ని చిలికినప్పుడు ఉద్భవించిన వృక్షాల్లో జమ్మి చెట్టు ఒకటని, జమ్మి పూజ చేసి రాముడు లంకపై దండెత్తి గెలుస్తాడని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పాలపిట్టను పరమేశ్వరుడి స్వరూపంగా భావించి దసరా రోజున ప్రజలు పాల పిట్టను చూసేందుకు ఉత్సాహపడతారని, రాముడు యుద్ధానికి వెళ్ళినప్పుడు పాలపిట్ట ఎదురు రావడంతో విజయం సాధించారని పురాణగాథ చెప్తుందన్నారు. ఈ సందర్భంగా ముక్కోటి తెలంగాణ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, ఆ దేవదేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు కలకాలం పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని వేడుకుంటూ దసరా శు భాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేత





### ప్రధానం చేసిన ఎస్ఐ తోట మహేందర్

**చెన్నారావుపేట, అక్టోబర్ 24, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో సద్దుల బతుకమ్మ-దసరా వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ బతుకమ్మ బహుమతులను ఎస్ ఐ తోట మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అందించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పెండ్యాల అశోక్, పెండ్యాల నగేష్ లు వ్యవహరించారు. ఉత్తమ బతుకమ్మ పేర్చిన వారిలో మొదటి బహుమతి ముత్యం సరస్వతీ, రెండవ బహుమతి పడిదం రాధ, మూడవ బహుమతిగా తూటి శిరీష లను ఎంపిక చేసి ఎస్ఐ తోట మహేందర్, సర్పంచ్ తూటి పావని రమేష్, బాణోత్ వీరన్న నాయక్ లు విజేతలకు చీరేలు, షీల్డ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, వార్డ్ సభ్యులు ఒంటరి మంజుల, ఆకుల అశోక్, గుర్రాల వసంత, ఈర్ల అనూష, ఇస్లావథ్ స్వామి, భూక్య రవి, బొంత రజిత సురేష్, కొత్త వినోద, కో ఆప్షన్ మెంబర్స్ లావుడ్యా వెంకన్న, శారద ఎల్లగౌడ్, నాయకులు బాధవత్ వీరు నాయక్, భూక్య సురేష్, ముత్యం యాకయ్య,బోనగిరి స్వామి, ముత్యం భద్రయ్య, చందర్, ఒంటరి రాజు, అశోక్, కయాజ్, మహిళలు చిలుక రామక్క, నవత, అనిత, లక్ష్మి, కరుణ, రజిత, గీత, ప్రశాంత్, గొడిశాల రాజు, ముత్యం పెద్ద రాజు, హాయజ్, రాకేష్, సంతోష్, శ్రీకాంత్, వంశీ, సతీష్, రాజు, అనీల్, త్రినేష్, సునీల్ గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలు జరిపారు.


# 300 మందికి పైగా నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**హనుమకొండ టౌన్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 47 డివిజన్ సుమారు 300 మంది నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాజిపేట 47 వ డివిజన్ కాజిపేటకు బాపూజీ నగర్ పాపడాల గల్లి నుండి బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కు చెందిన సుమారు 300 మంది బింగి శివ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని, వారి కల్లిబొల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో పాపడాల రాజయ్య, నీలం భానుచందర్, దువ్వ సావ్య, వరలక్ష్మి, నగేష్ నద్దునూరి, బొబ్బిలి సాయి రాం, ఎండి ఖాజా, రాజేందర్, భాస్కర్, కొండేపాక రాజేష్ దాదాపు 300 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజగర్, టి మధు, ఇప్ప శ్రీకాంత్, కె సమ్మయ్య, బొబ్బిలి నాగరాజు, ఎం బాలకృష్ణ, రంగు సుధీర్, జె నికుంజన్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, రాంకీ గౌడ్, బి పూర్ణ చందర్, జక్కుల నవీన్ యాదవ్, కడియం కార్తిక్, బి సాయి నాథ్ టి శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి బ్యారేజీని సందర్శించిన కేంద్ర బృందం





**- దెబ్బతిన్న పిల్లర్లు పరిశీలన..**

**- అధికారులతో చర్చించి తిరుగు ప్రయాణం..**

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 24, మనం ప్రతినిధి :** కేంద్ర జలవనరుల సంఘం సభ్యుడు అనిల్ జైన్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ మంగళవారం లక్ష్మీ బ్యారేజీని సందర్శించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం మేడిగడ్డ వద్ద గల లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్లు ఈ నెల 21 న కుంగిపోయిన విషయం తెలిసిందే. కాగా బ్యారేజ్ వద్ద అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించడం లేదు. పిల్లర్లు కుంగడంతో బ్యారేజీ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు కేంద్ర బృందాన్ని పంపండంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్‌కు లేఖ రాశారు. డ్యామ్ భద్రత, డిజైనింగ్ నుంచి ప్రాజెక్టు నిర్మాణం వరకు తీసుకున్న నిర్ణయాలపై వాస్తవాలు తేల్చాలని లేఖలో కోరారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ కేంద్ర బృందాన్ని పంపాలని నిర్ణయించింది. కేంద్ర జలవనరుల సంఘం సభ్యుడు అనిల్ జైన్ నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసి, డ్యాం పరిశీలించాలని కోరగా మంగళవారం కేంద్ర బృందం లక్ష్మీ బ్యారేజీని సందర్శించింది. ఈ సందర్భంగా దెబ్బతిన్న పిల్లర్లను క్షణ్ణంగా పరిశీలించారు. సుమారు రెండు గంటల పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం, ప్రాజెక్టు నిర్మాణానికి ముందు బోర్ హోల్ శాంపిల్స్ తీసుకుని భూమి సామర్థ్యాన్ని నిర్ణయించే పరీక్షలు నిర్వహించారా ? వర్షాకాలానికి ముందు, వర్షాకాలం తర్వాత ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పైనుంచి వచ్చే వరద, దిగువకు వదిలే నీటి ప్రవాహానికి సంబంధించి రివర్ క్రాస్ సెక్షన్ పరీక్షలు, అధ్యయనాన్ని నిర్వహించారా ? ఈ సందర్భంగా ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా.. అనే విషయాలపై ఆరా తీశారు. ఈ తాజా పరిస్థితికి ఎవరు బాధ్యులనే విషయాలపై ఎవరు బాధ్యులనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. 'డ్యామ్ సేఫ్టీ బిల్లు' లో భాగంగా 'కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ' నిపుణుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించి వెళ్లిపోయింది. అయితే స్థానిక పరిస్థితులపై అధ్యయనం చేసిన బృందం తొందరలోనే కేంద్ర జలవనరుల శాఖకు నివేదికను అందించనుంది. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. బ్యారేజ్ పరిశీలించిన వారిలో ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్, ఎన్డీఎస్ఏ డైరెక్టర్లు ఎస్‌కె శర్మ, ఆర్ తంగమణి, రాహుల్ కె సింగ్, గోదావరి సర్కిల్ సీడబ్ల్యూసీ ఎస్‌ఈ దేవేందర్ రావు తోపాటు హైదరాబాద్ కేజీబీఓ డీడీ నుండి నామినేట్ చేయబడిన అధికారి, స్థానిక అధికారులు ఉన్నారు.





## నేలరాలిన మరో గీత కార్మికుడు



**హసన్‌పర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు తాడిచెట్టుపైనుండి జారీ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగినది. వృత్తిలో భాగంగా మంగళవారం ఉదయం గీత కార్మికుడు కుక్కిస రమేష్ గౌడ్( 35) తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి వెంటనే మృతి చెందాడు సమీపంలోని గీత కార్మికులు వచ్చే వరకే ఆయన మరణించారు వెంటనే రమేష్ భౌతిక కాయని వరంగల్ ఎంజీఎం కు తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కాటారం పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ



**కాటారం, అక్టోబర్ 24, మనం న్యూస్ :** కాటారం పోలీస్ స్టేషన్ లో విజయదశమి పురస్కరించుకొని వైభవంగా ఆయుధ పూజ నిర్వహించారు. సోమవారం పోలీస్ స్టేషన్లో పురోహితుల మంత్రోచ్చానల మధ్య తుపాకులు, వాహనాలకు సీఐ రంజిత్ రావు, ఎస్సై లు అభినవ్, శ్రీనివాస్, ప్రసాద్ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ విజయదశమి రోజున ఏ కార్యక్రమం చేపట్టినా దేవుడు ఆశీస్సులతో పాటు, విజయం కలుగునని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసులు సేవలు అందిస్తున్నారని రంజిత్ రావు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు సహాయం కోసం వచ్చిన వారికి జాతి, మత, కుల వివక్ష లేకుండా సహాయం చేయాలని పోలీస్ సిబ్బందికి సిఐ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు గెలువాలని అన్నారం షరీఫ్ దర్గాలో పత్యేక పూజలు



**పాలకుర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యేగా లక్ష మెజారిటీతో గెలవాలని యువజన, విద్యార్థి నాయకులు మంగళవారం అన్నారం షరీఫ్ దర్గాను దర్శించి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ జేఏసీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ పాలకుర్తీ గడ్డ పై అద్భుతాలను ఆవిష్కరిస్తూ, నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చేసి ఊరూరా రోడ్లు, సాగు, తాగు నీటి వసతితో పాటు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లక్ష మెజారిటీతో గెలిపించాలని అన్నారం షరీఫ్ దర్గా ఆలయాన్ని సందర్శించి పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన, సోషల్ మీడియా, విద్యార్థి నాయకులు జలగం నాగరాజు, జోగు కృష్ణ, వంగాల అశోక్, తోకల శోభన్, నవీన్, మహేష్, ఈశ్వర్, రవి, అంజి, అరుణ్, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి హోమం



**చిల్పూర్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అంగరంగ వైభవంగా హోమం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారికి కళ్యాణం, హోమం, సువర్ణ పుష్పాలతో పాదపద్మారాధన సేవలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీంద్ర శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యుల నేతృత్వంలో అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవం లో పాల్గొన్న భక్తులు పులకించిపోయారు. అనంతరం కళ్యాణానికి హాజరైన భక్తులకు హైదరాబాదుకు చెందిన లాలం కార్తీక చక్రవర్తి, రమాదేవిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారిని లక్ష్మీ ప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంచనాలతో పోలీస్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

**రాయపర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన టిఎస్‌పిఎస్ పోలీస్ కానిస్టేబుల్ గుడెల్లి రాజేష్ అంత్యక్రియలు మంగళవారం అధికార లాంచనాలతో సోమవారం నిర్వహించారు. టిస్‌పిఎస్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ కరెంటు షాక్ తో మరణించారు. సోమవారం తన స్వగ్రామం మైలారం గ్రామంలోని స్మశాన వాటికలో అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఏఎస్‌పి, జడ్పీటీసీ రంగుకుమార్ గౌడ్, సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ఆశించి భంగపడ్డ బిజెపి యువనేత..!!

**-మండల బిజెపి లో నిరాశ, నిస్పృహలు..!!**

**-భద్రాద్రి ఎమ్మెల్యే టికెట్ గుంజా ధర్మాకే**

**వెంకటాపురం, నుగూరు, అక్టోబర్ 24, మనం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే టికెట్ ఆశించి మండలానికి చెందిన బిజెపి యువనేత భంగపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ పదవిని చేపట్టిన మండలానికి చెందిన చెరుకూరి సతీష్ కుమార్ రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి లో చేరారు. ఆనాడు బిజెపి లో సతీష్ చేరే సమయంలో బిజెపి సీనియర్ నాయకులు నుండి భద్రాద్రి ఎమ్మెల్యే టికెట్ విషయంలో హామీ రావడంతో అప్పుడు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆనాటి నుండి భారతీయ జనతా పార్టీని డివిజన్ వ్యాప్తంగా బలోపేతం చేయడంలో కంగా వ్యవహరించారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి త్రినాథ్ ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా మారుమూల అటవీ గ్రామాల్లో సైతం పర్యటన చేస్తూ గిరిజనుల పక్షాన పలు పోరాటాల్లో పాల్గొన్నారు. పోడు భూముల పట్టాల వ్యవహారంలోనూ ధర్నాలు, రాస్తారోకోలు వంటి కార్యక్రమాలను చేపట్టి చర్ల, వెంకటాపురం, వాజేడు, దుమ్ముగూడెం మండలాల్లో ఆదివాసి గూడాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు సతీష్. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున టికెట్ తనకే వస్తుందని ఆశతో చాలా చురుకుగా ఆయన బిజెపి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆదివాసి అసెంబ్లీ నియోజకవర్గాలకు బిజెపి తరఫున ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్న బిజెపి సీనియర్ నేత గరికపాటి రామ్మోహన్ రావు నేతృత్వంలో సతీష్ కుమార్ ఇప్పటివరకు ఉంటూ వచ్చారు. బిజెపిలో చేరికతోనే ఆయనకు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడిగా పదవినిచ్చి బిజెపి రాష్ట్ర నాయకత్వం సతీష్ కుమార్ కు అండగా నిలిచింది. దాంతో భద్రాచలం అసెంబ్లీ టికెట్ తనకే వస్తుందని సతీష్ కుమార్ ఎంతో ఆశలు పెట్టుకున్నారు. గత సంవత్సర కాలంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడంలో కీలక భూమిక వహించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలోనే తన పేరు కాకుండా భద్రాచలం నియోజకవర్గం నుండి కుంజా ధర్మారావుకు సీటు కేటాయిస్తున్నట్లు బిజెపి నాయకత్వం ప్రకటించడంతో సతీష్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఇంతకాలంగా పార్టీ తనకు టికెట్ ఇస్తుందనే ఆశతో ఉత్సాహంగా పనిచేసిన ఆయన తనకు టికెట్ కేటాయించుకోవడంతో తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. మొన్నటి వరకు సతీష్ తో పాటు భద్రాచలం టికెట్ రేసులో ఉన్న గతంలో భద్రాచలం నుంచి బిజెపి తరఫున పోటీ చేసి ఓటమి పాలైన కుంజా సత్యవతి సైతం పోటీలో ఉండగా, గతవారం ఆమె అనారోగ్యంతో అకాల మరణం పాలయ్యారు. దీంతో తనకి ఇంకా పోటీ లేదని టికెట్ తనకే ఖరారు అవుతుందని సతీష్ ఆశించారు. కానీ అనూహ్యంగా బిజెపి రాష్ట్ర నాయకత్వం కుంజా సత్యవతి భర్త బిజెపి నేత అయిన కుంజ ధర్మారావును తమ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో సతీష్ తో పాటు వెంకటాపురం మండల బిజెపి నాయకత్వమంతా తీవ్ర నిరాశ చెందారు. ఈ వ్యవహారంపై ఇప్పటికిప్పుడు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చడానికి మండల బిజెపి నాయకత్వం సిద్ధంగా లేకపోవడంతో భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు జరుగుతాయో నన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భద్రాచలం నియోజకవర్గంలో ఇటీవలి కాలంలో సతీష్ కుమార్ నేతృత్వంలో త్రినాధరావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో పలు గ్రామాలకు చెందిన వారు చేరడంతో పార్టీ క్యాడర్లో ఉత్సాహం నెలకొని ఉండగా తాజా పరిణామాలతో వారంతా తీవ్ర నిరాశతో ఉన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడైన అభ్యర్థిని కాదని కుంజ ధర్మాకు టికెట్ ఇస్తే బిజెపి ఘోర ఓటమి పాలవడం ఖాయమని అభిప్రాయాలను స్థానిక బిజెపి నేతలు వ్యక్తం చేస్తున్నారు.

## మేడిగడ్డ దర్యాప్తుకు పోలీసుల ప్రత్యేక టీం

**- ఎస్పీ కిరణ్ ఖరే..**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 24, మనం ప్రతినిధి :** మేడిగడ్డ బ్యారేజీ నష్టానికి గల కారణాలపై దర్యాప్తుకు ప్రత్యేక పోలీస్ టీం ను ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ నీటిపారుదల శాఖ అధికారి మహాదేవ్‌పూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న ఎల్ అండ్ టి కార్మికులు వంతెన వంగినట్లు గమనించడంతో పాటు, పిల్లర్‌లో పగుళ్లు కనిపించాయని, ఈ అంశంపై అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నీటిపారుదల శాఖ ఏఈ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసేందుకు పోలీసులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్ఎల్ టీమ్ లు, క్లూస్ టీమ్‌ల ద్వారా పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారని వివరించారు. మంగళవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్ డీ ఎస్ ఏ) నిపుణుల కమిటీ బ్యారేజీని పరిశీలించిందని, నిపుణుల కమిటీ నిర్ధారణ తర్వాత పోలీసులు ఓ నిర్ధారణకు రానున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన అభ్యర్థన మేరకు, భద్రతా సమస్య, ప్రమాదాల నివారణ కోసం మేడిగడ్డ బ్రిడ్జి పై నుంచి రాక పోకలు నిలిపివేశామని వారు పేర్కొన్నారు.

### ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను

# పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి

**వరంగల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** ఈ నెల 27 న బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభా స్థలాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ 44 వ



డివిజన్ పరిధిలోని భట్టుపల్లి లోని ఎస్ఆర్ కళాశాల పక్కన ఉన్న మైదానంలో 27 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవు

**మొగుళ్ళపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్**



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్ హెచ్చరించారు. మంగళవారం మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన గల బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం 10 చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపవద్దని, అదేవిధంగా వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని వాహనదారులకు సూచించారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని సాంబమూర్తి దేవాలయ ఆవరణలో ప్రతిష్ఠించ బడిన దుర్గామాత దేవి ఊరేగింపు కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సరోజన బాపురావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రులను పురస్కరించుకొని ప్రజలు పూజలు చేశారు. దుర్గాదేవి తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలుగా అవతారమెత్తి పూజలు అందుకోవడం జరిగింది.

### రెడ్ క్రాస్ సొసైటీలో

## ఘనంగా జమ్మి చెట్టు పూజ



**హనుమకొండ సుబేదారి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** విజయదశమి సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు సోమవారం రెడ్ క్రాస్ ఆవరణలో ఉన్న జమ్మి చెట్టు ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ కి చెందిన మిషన్లకు పూజలు చేసినారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజయానికి నాంది విజయదశమి, అందరి జీవితాల్లో కొత్త వెలుగులివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బాశెట్టి హరిప్రసాద్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా కిషన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మృతదేహానికి పూలమాల వేసి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేందర్



**ఖిలా వరంగల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ కు ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, జూడో అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి కైలాశ్ యాదవ్ సోదరుడు బైరబోయిన మల్లయ్య మరణించగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంగళవారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ బైరబోయిన ఉమ దామోదర్ యాదవ్, ముఖ్య నాయకులు ఉన్నారు.

## అమ్మవారికి తెప్పోత్సవం



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవములు విజయదశమి తెప్పోత్సవంతో ముగిశాయి సాయంకాలం ఐదు గంటలకు అమ్మవారికి జల క్రీడోత్సవం తెప్పోత్సవం జరిపారు. చాలా మంది భక్తులు ఈ విజయదశమి రోజున అమ్మవారిని దర్శించుకున్నారు శమీ వృక్షానికి పూజ చేసి శమీ పత్రాలను జమ్మి ఆకులను భక్తులు పరస్పరం పంచుకున్నారు. సాయంకాలం జరిగిన తెప్పోత్సవంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వద్దిరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మంగళవారం సాయంకాలం ఏడు గంటలకు దేవాలయ ప్రాంగణంలో అందంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో జరిగిన భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు భగవత్ ప్రసాదంగా విందు ఏర్పాటు చేయడం జరిగినది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు భక్తుల సౌకర్యం ఆలయ ఈఓ శేషు భారతి అన్ని ఏర్పాట్లు చేశారు





## చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ టౌన్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** 39 వ డివిజన్ కు చెందిన మాదాసి ప్రమీల ఇటీవల మృతి చెందగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి ప్రమీల చిత్రపటం వద్ద నివాళు లర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ముఖ్య నాయకులు ఉన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా

**మొగుళ్లపల్లి, అక్టోబర్ 24, మనం న్యూస్ :** :చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునేదే దసరా పండుగ వేడుకలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోని స్థానిక శివాలయం వద్ద సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ దంపతులు జమ్మి చెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను గ్రామ పెద్దలకు పంచి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి రమేష్ యాదవ్ మాట్లాడారు. దసరా ఉత్సవాల ప్రత్యేకతను గ్రామస్తులకు



వివరించారు. అజ్ఞాతవాసం తర్వాత పాండవులు జమ్మి చెట్టుపై ఉంచిన ఆయుధాలను తీసుకెళ్లి కౌరవులను యుద్ధంలో ఓడించారని, దీంతో జమ్మి పూజ చేస్తే పరాజయం ఉండదని, అలాగే పాలసముద్రాన్ని చిలికినప్పుడు ఉద్భవించిన వృక్షాల్లో జమ్మి చెట్టు ఒకటని, జమ్మి పూజ చేసి రాముడు లంకపై దండెత్తి గెలుస్తాడని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పాలపిట్టను పరమేశ్వరుడి స్వరూపంగా భావించి దసరా రోజున ప్రజలు పాల పిట్టను చూసేందుకు ఉత్సాహపడతారని, రాముడు యుద్ధానికి వెళ్ళినప్పుడు పాలపిట్ట ఎదురు రావడంతో విజయం సాధించారని పురాణగాథ చెప్తుందన్నారు. ఈ సందర్భంగా ముక్కోటి తెలంగాణ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, ఆ దేవదేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు కలకాలం పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని వేడుకుంటూ..దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# పెంబర్తి చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన సిపి





**వరంగల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** తెలంగాణ శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం అర్ధరాత్రి జనగామ జిల్లా పెంబర్తి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీల తీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమిషనర్ చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ జనగామ రైల్వే స్టేషన్ లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పర్యవేక్షించారు.

# దుర్గామాత ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్ శివనగర్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో (దసరా) బాగంగా శివనగర్ లో యంగ్ స్టర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి దుర్గామాత ఉత్సవాలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంగళవారం



హాజరై అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు యూత్ నాయకులు ఉన్నారు

# విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని

**వరంగల్ కరీమాబాద్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** వరంగల్ ఉర్సు రంగలీలా మైదానంలో దసరా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో జరిగిన విజయదశమి వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. వీరితో పాటు ఎంపీ పసునూరి దయాకర్, కార్పోరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు





# ఎన్నిక వేళ నగరంలో కేంద్ర బలగాల కవాతు







**వరంగల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** త్వరలో తెలంగాణ శాసనసభకు జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, అలాగే ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వీలు కల్పించడంతోపాటు వారిలో మనోధైర్యాన్ని నింపడం కోసం ఇంతేజార్‌గంజ్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతును నిర్వహించారు. ఈ కవాతులో వరంగల్ ఏసిపి బోనాల కిషన్, ఇంతేజార్‌గంజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న, కేంద్ర బలగాలకు చెందిన అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది ఈ కవాతులో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి









**వరంగల్ టౌన్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ పెగడపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ దామెర సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం గుండ్ల సింగారం గ్రామానికి చెందిన మాదాసి నిమ్మమ్మ ఆనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**వరంగల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** ముఖ్య మంత్రి కేసిఆర్ స్పెషల్ సెక్రటరీ పెంటపర్తి రాజశేఖర్ రెడ్డి తల్లి రత్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగ్రామమైన దొంగల ధర్మారం చేరుకొని వారి చిత్ర పటానికి బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ నివాళులర్పించి వారిని పరామర్శించారు.

## విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 24, మనం న్యూస్ :** వనంగలఖ కొత్తవాడ తోట మైదానంలో జరిగిన విజయదశమి వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపీ పసునూరి దయాకర్, కార్పోరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** బిఆర్ఎస్ నాయకులు తోట హరీష్ కుమార్తె ఆరాధ్య కర్ణ వేదన మహోత్సవానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**ఖిలా వరంగల్, అక్టోబర్ 24, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ తూర్పు కోటలో జరిగిన విజయదశమి వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధిగా వస్కుల రాజు మాదిగ



**కాజీపేట, అక్టోబర్ 24, మనం న్యూస్ :** కాజిపేట్ మండలం మడికొండ గ్రామంలో నూతన జిల్లా మండల కమిటీల నిర్మాణం మాదిగల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న మక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం జరిపారు. హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధిగా వస్కుల రాజు మాదిగ,కాజీపేట మండల ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ మాదిగ, 46 వ డివిజన్ అధ్యక్షులుగా బత్తుల మోహన్ మాదిగ,మడికొండ గ్రామ అధ్యక్షులుగా మునిగల శ్రీనివాస్ మాదిగను నియమించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ అంతిమ దశకు చేరుకున్న వర్గీకరణ పోరులో మాదిగ, ఉపకులాలను చైతన్యవంతం చేయడంలో 29 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటంలో వర్గీకరణ పై చట్టబద్రత కల్పించాలని, ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో నూతన కమిటీలు నిర్మాణం చేసుకుంటూ గౌరవ బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామంచ సారంగపాణి,మాదిగ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటికాయల సంపత్ మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల విల్సన్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కరుణాకర్ మాదిగ,కాజీపేట మండల అధ్యక్షులు కట్కూరి దిలీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.